తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

నేడు రేలంగి మంటలాంబ జాతర



ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి గ్రామ దేవతలు పెద మంటలాంబ, చిన మంటలాంబ అమ్మవార్ల జాతర సందర్భంగా ఈ నెల 9న శ్రీవిఘ్నేశ్వరా, మంటలాంబ సేవా కమిటీ, వర్తక సంఘాల ఆధ్వర్యంలో ఉదయం చలిమోరు ఉత్సవం(పెదసేవ) నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. రాత్రి అమ్మవారికి జాతర చేస్తామన్నారు. ఈ సందర్భంగా వీధులను విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

పుంత రోడ్లు, గోదాముల అభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న శివ

తణుకు, న్యూస్‌టుడే: తణుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) పరిధిలో పుంత రోడ్లు, గోదాముల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఏఎంసీ వైర్మన్ కొండేటి శివ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ వైర్మన్ వల్లూరి వెంకట రామమోహనరావు, కార్యదర్శి వి.ప్రసాదు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తుప్పు... పాలకులదే తప్పు..

పెంటపాడు (తాడేపల్లిగూడెం టూటౌన్), న్యూస్‌టుడే : పెంటపాడు మండలం పరిధిలోని పదమవర విప్పర్రు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వద్ద విలువైన ఇనుప చువ్వలు తుప్పు పడుతున్నాయి.

గత ప్రభుత్వ పాలనలో నాడు- నేడులో పాఠశాల ఆదనపు తరగతులు నిర్మించడానికి గుత్తేదారులు వీటిని తీసుకొచ్చారు. నిధులు సకాలంలో మంజూరు కాక నిర్మాణాలను అసంపూర్తిగా నిలిపివేశారు. దీంతో ఎండకు ఎండి వానకు తడిసి పనికిరాకుండా పోతున్నాయి. పనులు పూర్తయ్యేలా ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

అడిగితే చూద్దాం.. అప్పటి వరకు తోడేద్దాం

మోటార్ల వినియోగంతో శివారు ప్రాంతాలకు ఇక్కట్లు

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే

తణుకు పురపాలక సంఘం పరిధిలో అక్రమంగా మోటార్లు వినియోగించి తాగునీటిని తోడేస్తుండటంతో శివారు ప్రాంతాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షకాల కుళాయి కనెక్షన్ కలిగిన వారు నిబంధనల ప్రకారం సంపులను ఏర్పాటు చేసుకొని కుళాయి ద్వారా వచ్చిన నీటిని వాటిలోకి తరలించాలి. వాటిని మాత్రమే మోటార్ ద్వారా ట్యాంకులోకి తోడుకోవాలి. ఇలా చేయడం వల్ల పైచివర్లలో ఉత్పిడి తగ్గకుండా అందరికీ సమానంగా నీటి సరఫరా జరుగుతుంది. కానీ ఈ పద్ధతి తణుకు నియోజకవర్గంలో ఎక్కడా కనబడదు. కుళాయిలకు మోటార్ అమర్చి నీటిని తోడేస్తున్నారు.

తణుకు పట్టణంలో సుమారు 5,550 ఇళ్లకు వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు ఉండగా. . దాదాపు సగం మందికి పైగా మోటార్లను వినియోగించి నీటిని తోడేస్తున్నారు. దీంతో సుమారు 230 పబ్లిక్ కుళాయిలపై ఆధారపడిన చేలామ మంది ప్రజలకు నీటి సరఫరా సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి అక్రమంగా కుళాయులకు మోటార్లు అమర్చి నీటిని నిల్వ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. తనిఖీలు నిర్వహించి అక్రమ కుళాయులకు మోటార్లను అమర్చిన వారిని గుర్తించి చర్యలు చేపడతామన్నారు.

కుళాయి పైపునకు అమర్చిన మోటార్

ఇతర అవసరాలకు.. కుళాయలకు అక్రమంగా మోటార్లను అమర్చి నీటిని ట్యాంకుకల్లో నిల్వ చేసుకొని తాగడానికి కాకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. హోటళ్లు, పాస్ట్ ఫుడ్ సెంటర్లు తదితర వ్యాపారాలకు నీటిని ఇష్టారీతిలో తోడేస్తున్నారు. దీంతో మాకు నీరు రావడం లేదు.
- బండి చంద్రశేఖర్, ఇరగవరం కాలనీవాసి

కొనగోలు చేస్తున్నాం.. అనేక మంది కుళాయిలకు మోటార్లు అమర్చి నీటిని అక్రమంగా తోడుతుండటంతో ప్రతి వేసవిలో తాగు నీరు అందడం లేదు. గత్యంతరం లేక ప్రైవేటు వాటర్ పాయింట్ నుంచి నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోంది. **-నూరిశెట్టి సత్య వరలక్ష్మి, పైడిపర్రు**

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
ఆత్మీయ	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో వెనుక మురుగుబోడి నిండిపోవడంతో భరించలేని దుర్వాసన వస్తోంది. **- పదుకొండలు, స్థానికుడు**
✔ వర్షాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? హాస్పిటల్‌రోడ్డు కాలనీలో కుళ్లిన సంచారంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. **- గోపి, స్థానికుడు**
✔ కుళ్లిన వ్యర్థాలు ఆరికట్టేలా కు.ని. చికిత్స చేయించాం. క్రమేణా తగ్గుముఖం పడతాయి. **- సమ్మబాబు, పురపాలక కమిషనర్**

మహిళల హక్కులకు నాగమణి పోరాటం

నివాళులర్పిస్తున్న రాధాకృష్ణ తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే వంక రవీంద్రనాథ్‌ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించారు. ఇటీవల ఆయన తల్లి, సీపీఎం నాయకురాలు నాగమణి మృతి చెందడంతో ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నాగమణి ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా మహిళల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా నాగమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ● భాజపా ఉభయ జిల్లాల అధ్యక్షురాలు ఆయనంపూడి శ్రీదేవి, పలువురు నాయకులు నివాళులర్పించారు. ● వంక రవీంద్రనాథ్‌ను మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కవురు శ్రీనివాస్, నరసింపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద రాజుతో పాటు పలువురు ప్రముఖులు పరామర్శించారు. నాగమణి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

యువ మేధావులు రాజకీయాల్లోకి రావాలి: బొలిశెట్టి

ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ ఆశోక్, అధ్యాపకులు, విద్యార్థులు

కడకట్ల(తాడేపల్లిగూడెం టౌన్), న్యూస్‌టుడే: స్వచ్ఛమైన రాజకీయాలు, న్యాయమైన పరిపాలన రావాలంటే విద్యావంతులు, యువ మేధావులు రాజకీయాల్లోకి రావాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక ఆదికవి నన్నయ వర్సిటీలో బుధవారం కీచ్చిన ఆసువత్తి సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓటుకు నోటు ఇచ్చే దుస్థితి మారాలని ఆకాంక్షించారు. విద్యావంతులైన ఉద్యోగస్థులు, వైద్యులు, ఇంజినీర్లు తదితర మేధావి వర్గాల నుంచి రాజకీయాల్లోకి వచ్చినప్పుడే మార్పు సాధ్యపడుతుందన్నారు. నన్నయ వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, ఎముకలు, నేత్ర, దంత తదితర విభాగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు, రక్త దాన శిబిరాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపల్ ఆశోక్, అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక సమస్య పరిష్కరించండి

తహసీల్దార్ సుందరరాజుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తణుకు, న్యూస్‌టుడే: పెద్దిరెడ్డి పాలెం శ్మశానవాటిక సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఇరగవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆనంతరం తహసీల్దార్ సుందరరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కే పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వైతన్య యాత్రలో భాగంగా పెద్దిరెడ్డిపాలెం ప్రజలు శ్మశానవాటిక సమస్యను పాదయాత్ర బృందం దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కామన ముసిస్వామి, సభ్యులు ముసలయ్య, సత్యనారాయణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రమదానం చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు

పరిశుభ్రత అందరి బాధ్యత

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణ పరిశుభ్రత బాధ్యత మున్సిపాలిటీ మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో 'జీరోవేస్ట్- లిట్టర్ గవర్నెన్స్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పాలుపట్టు నిబ్బంధం, ఉద్యోగులతో కలిసి ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. శుభ్రతను నిరంతరం పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆర్సీడబ్ల్యూ సీటీ ప్లానర్ జి.నీలకాంత, ఎ.ఇ.హనీష్, శానిటరీ సూపరింటెండెంట్ సోమేశ్వరరావు, ఎ.ఎస్.ఐ.రజని, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుకు జనగణన కీలకం

జనాభా లెక్కలు సేకరిస్తున్న ఎన్యూమరేటర్లు

ఇరగవరం, న్యూస్‌టుడే: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు చేరాలంటే జనాభా లెక్కల సేకరణ కీలకమైన అంశమని తహసీల్దార్ ఎం.సుందరరాజు అన్నారు. ఇరగవరంలో జనాభా గణాంకాలపై మూడు రోజులుగా జరుగుతున్న తొలిదశ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణాంకాలు నమోదు చేసే సమయంలో సాంకేతిక పరమైన సమస్యలు ఎదురైతే పై అధికారుల ఆదేశాలు, సూచనల పాటింపులని సూపర్‌వైజర్ శ్రీధాన్ అన్నారు. సమావేశంలో ఉప తహసీల్దార్ జయలక్ష్మి, మాస్టర్ ట్రైనీలు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

కొత్తవి కొనరు.. పాతవి బాగుచేయరు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలోని 35 వార్డుల్లో చాలా కాలం వరకు చెత్త సేకరణకు క్లాప్ వాహనాలను వార్డుకు ఒకటి లేదా రెండు చొప్పున వినియోగించేవారు. కాలక్రమేణా అవి మరమ్మతులకు గురవ్వడంతో మూలకు చేర్చారు. వాటిలో కొన్నింటిని బాగుచేసి కొంతకాలం తిప్పారు. తర్వాత అవికూడా పాడైపోవడంతో వాటి విడిభాగాలను ఇతర వాహనాలకు అమర్చి అతికష్టమ్మీద నడుపుతున్నారు. దీంతో వార్డుల్లో చెత్త సేకరణ క్లిష్టంగా మారుతోంది. చాలా వాహనాలు మూలన పడి ఇలా దర్శనమిస్తున్నాయి.


సుజాతను సత్కరిస్తున్న నిర్వాహకులు

మారుతున్న జీవనశైలితో క్యాన్సర్లు

తణుకు, న్యూస్‌టుడే: మారుతున్న జీవనశైలి క్యాన్సర్ వ్యాధులకు కారణమవుతుందని వైద్యురాలు ఆయేషా ఖాన్ పేర్కొన్నారు. ఎన్నీఎంఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) నివారణ టీకాపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యురాలు, దాత చిట్టూరి సుజాత కళాశాల విద్యార్థినులకు టీకాల నిమిత్తం రూ.లక్ష ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ నెల 22న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీకాల వేసే కార్యక్రమం నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం దాత సుజాతను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. మానవత సంస్థ కార్యదర్శి కన్నెగంటి కోమారి రాధాప్రసాదితి, ప్రిన్సిపల్ సీహెచ్.ఏడుకొండలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

అమృతమూర్తులకి అర్పణివాళి
అప్యాయతానురాగాలతో మమ్మలను పెంచి మా భవిష్యత్‌కు బంగారు బాటలు వేసిన
శ్రీ॥శ॥ గోపి సీర్వారావు గారు
మరణం మాకు తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
సదా మీ జ్ఞాపకాలతో
కుమారులు: గోపి ధనిరాజు, గోపి భవాశంకర్
కోడళ్ళు: గీతాదేవి, దుర్గాభవాని
కుమార్తె: నళినా రామతులసి - రామ్నాసిరావు
అల్లుడు: మీనుమల, మీనుమరాండ్రు
శ్రీ॥శ॥ గోపి సీర్వారావు గారు
తాడేపల్లిగూడెం
జనన: 06-09-1945 మరణ: 28-03-2026
దశాహం: ది. 09-04-2026 గురువారం తాడేపల్లిగూడెం
డా॥ శంకరరావు గారి హాస్పిటల్ రోడ్‌లోని మా స్వగృహమునందు జరుపబడును.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

యాగర్లపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: యాగర్లపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు గురువారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తామని తాడేపల్లిగూడెం తూర్పు ప్రాంత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కె.నరసింహమూర్తి తెలిపారు.

నాగేశ్వరరావు సేవలు అభినందనీయం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: మద్దాల నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. మద్దాల నాగేశ్వరరావు అధ్యక్షతన సందర్భంగా ఆత్మీయ మందలంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎంపీఎల్‌పీ, మార్కెట్ యార్డ్ వైర్మన్‌గా నాగేశ్వరరావు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌరు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు, గూడూరి ఉమబాల తదితరులు పాల్గొన్నారు.

విధిగా వైద్యపరీక్షలు చేయించుకోండి

తణుకు, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో భీతి ఒత్తిడి ఎదుర్కొనే జర్నలిస్టులు తమ ఆరోగ్య రక్షణకు విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తణుకు జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ కాకర్లమూడి సాయికిరణ్, తెదేపా తణుకు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, వైద్యురాలు ఆయేషా ఖాన్ పేర్కొన్నారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు బుధవారం జర్నలిస్టులకు స్థానిక జిల్లా ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్‌ఎంఓ ఎల్.సాయి బాలాజీ, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆహ్లాదమా.. నీవెక్కడ..?

పొర్యులో ధ్వంసమైన ఆట పరికరం

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: తణుకు పురపాలక సంఘ పరిధి 28వ వార్డులోని వంక సత్యనారాయణ, నాగమణి మున్సిపల్ పార్కు నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేయడంతో పిల్లల ఆటల పరికరాలు ధ్వంసమయ్యాయి. సజ్జాపురం పరిసర ప్రాంతాల్లోని బాలలకు ఆహ్లాదం, ఆటవిడుపు దూరమైంది. వార్డులో వ్యర్థాలను రోడ్ల అంచుల్లో, డ్రెయినేజీల్లో వేస్తున్నారు. దీనికితోడు మురుగు కాలువల్లో పూడికతీత పనులు సక్రమంగా చేయకపోవడంతో మురుగు నీరు నిలిచి దోమలు విజృంభిస్తున్నాయి. తరచూ విష జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు.

ప్రాంతాలు: స్కూల్ బిల్డింగ్ రోడ్డు, వివిధ్యమ్మ గుడి, ఇరగవరపువారి, కొమ్మనవారి, శివాలయం, ఐదిమేరి, ఇంటి పీరన్న, సుంకరవార వీధులు.

వార్డు నివేదన
జనాభా : 2,903

దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు. పాగింగ్ కూడా అంతంత మాత్రంగా చేస్తున్నారు. కుక్కల స్వైరవిహారంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రి సమయాల్లో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పార్కును పరిశీలించి అభివృద్ధికి చర్యలు చేపడతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని తణుకు మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్ తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

తణుకు, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల వేతనాలు, ఇతర సమస్యల పరిష్కారంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ.ప్రతాప్ డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాక వంతతో మున్సిపల్ కార్మికుల వేతనాలు చాలా అలస్యంగా జస్తోందన్నారు. అధికారులకితో రాగానే వేతనాలు పెంచుతామని చెప్పి రెండేళ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రంగారావు, ఆయప్ప, నాగేంద్రకుమార్, రాంబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విధిగా వైద్యపరీక్షలు చేయించుకోండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా, రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ దళిత జె.ఎ.సి. వైర్మన్ పెరెడి వరప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లిగూడెంలో ఓ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆకేరిదులో స్థానిక ఎమ్మెల్యే దళితుల పట్ల ప్రవర్తించిన తీరు విచారకరమని అన్నారు. కార్యక్రమంలో ఏలూరు సిటీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీరపోగు యోహాను, పాస్టర్ శ్యాంబాబు, పి.వి.రాజు, పైకొర్రు న్యాయవాది మాదల వెంకట్ పాల్గొన్నారు.

ఇ-వేలం అమ్మకం నోటీసు

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
హెడ్ ఆఫీస్: డి.నెం.20-23-8, రాజమండ్రి-533104. ఫోన్: 0883-2475691

అనుబంధం - 16

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద జతపాలుకుంకకు తనకా చేసిన చరా & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రామచంద్రి యొక్క అధీకృత అధికారిగా మీకు సంతకదారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఇచ్చిన స్థానికం చేసుకున్నారు. బ్యాంక్ బకాయిలను వసూల చేయడానికి క్రింద పేర్కొన్న సురక్షితమైన ఆస్తుల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) "విక్రయ మరియు ఆనగా "నిబి బట్టతో ఆనే విధంగా" ప్రకటితో తేది.23-04-2026 విక్రయించబడుతుంది మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై పబ్లిక్‌గా వేలంపాట ద్వారా సాధారణ ప్రజానీకమందు తెలియజేయబడింది. బుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు బుణభారములు, స్వాధీనత విధానం, రిజర్వు ధర మరియు ధరావతు మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1	బుణగ్రహీత పేరు మరియు చిరునామా: జెఐనాత సుకెర్ (లోన్-1189), తంబ్రీ: వి.రంగారావు, డి.నెం.6-2-6/2, మసీదు సెంటర్, జాటిఎల్లిగూడెం, ఏ.గో.జిల్లా, ఆం.ప్ర. బకాయి మొత్తం : తేది.31.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి MORT లోన్ ఖాతా నెం.4233ప తెలిపి రూ.11,89,083/- (అక్షరాల పదకొండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనిమిది మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.01-11-2023 నుండి బకాయిలు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా. బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటర్: వి ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, జాటిఎల్లిగూడెం బ్రాంచ్ స్థిరాస్తుల వివరములు: జాటిఎల్లిగూడెం మున్సిపల్ జారీగేనన్ ఏరియా, జాటిఎల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, పశ్చిమ గోదావరి జిల్లా, జాటిఎల్లిగూడెం, మున్సిపల్ డాక్టిఎంఎంట్ నెం.8124ప, స్ట్రక్చర్ నెం.10, పాత నెం.10 లేదా నెం.18 లేదా కొత్త నెం.6-2-6/1తో 145 చ.గ.లు లేదా 117.04 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలములోని రెండు పోర్షన్లు పెంకుటిల్లు గిప్పు సెలిలేమెంట్ దీని దాక్యుమెంట్ నెం.3638/2009, తేది.03-08-2009 ద్వారా తెలుపబడినది, తేదీ: రుగారావు గారి కి చెందిన తనఖా ఆస్తులకు సాధ్యతలు: తూర్పు : రూపావాడి సత్యనారాయణ గారి స్థలము, దక్షిణం : కోట సాగు గారి స్థలము, పడమర : షేక్ సుభాన్ గారి ఉమ్మడి గోడలోని మధ్య కొలత మరియు పెచ్చూలు ఆస్తి. ఉత్తరం : రెండు గజములు వెడల్పు ఉమ్మడి నడకదారి. ఈ ప్లి హద్దులలో 146 చగ్గాలు లేదా 117.04 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము మరియు పెంకుటిల్లు పోర్టన్ అన్ని రుణమొంటలో హక్కులతో సహా. సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- మేమి లేవు--	రిజర్వు ధర : రూ.21,50,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.2,15,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2	బుణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీమతి కేశరాజు పీర్ సత్యవతి, (లోన్ 13-05-2021 కుటుంబ సభ్యులు సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్రమూర్తి గారి చట్టబద్ధమైన వారసులు), తంబ్రీ: ఎమ్.యస్.ఆర్.సిహెచ్. మూర్తి, డి.నెం.: 12-33-4, యస్‌ఐఆర్ కాలనీ, పిఠపురం రోడ్, జెఒ మార్కెట్ దగ్గర, కాకినాడ. 2) శ్రీమతి అన్నపూర్ణగడ్డ లలిత కుమారి, (లోన్ 13-05-2021 నాటికి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్ర మూర్తి యొక్క చట్టబద్ధమైన వారసులు), తంబ్రీ: ఎమ్.యస్.ఆర్.సిహెచ్. మూర్తి, డి.నెం.: 12-33-4, యస్‌ఐఆర్ కాలనీ, పిఠపురం రోడ్, జెఒ మార్కెట్ దగ్గర, కాకినాడ. 3) శ్రీమతి మాగాపు బుందిరా ప్రియదర్శిని, (మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, లోన్ 01-04-2025 యొక్క లీగల్ వారసులు సర్టిఫికేట్ ప్రకారం), భర్త: శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, డి.నెం.: 12-33-4, యస్‌ఐఆర్ కాలనీ, పిఠపురం రోడ్, జెఒ మార్కెట్ దగ్గర, కాకినాడ. 4) మాగాపు పిరిదర్శిణి, తంబ్రీ: శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ (మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ చట్టబద్ధమైన వారసులు), డి.నెం.:12-33-4, యస్‌ఐఆర్ కాలనీ, పిఠపురం రోడ్, జెఒ మార్కెట్ దగ్గర, కాకినాడ. 5) మాగాపు భ్రమణి, (మాగాపు యస్‌యస్‌ఎఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ తేది.01-04-2025 యొక్క లీగల్ వారసులు సర్టిఫికేట్ ప్రకారం), తంబ్రీ: శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, డి.నెం.: 12-33-4, యస్‌ఐఆర్ కాలనీ, పిఠపురం రోడ్, జెఒ మార్కెట్ దగ్గర, కాకినాడ. (శ్రీ మాగాపు ఎస్.ఎస్.ఎస్. పూర్ణ ప్రభాకర గాంధీ (లోన్ 13-05-2021 నాటి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్ర మూర్తి యొక్క చట్టబద్ధమైన వారసులు) తంబ్రీ: పి.ఎస్.ఆర్.సి.హెచ్.మూర్తి. (సహ-దరఖాస్తుదారు మరియు చట్టబద్ధ వారసుడైన శ్రీ మాగాపు ఎస్.ఎ.ఎస్.పూర్ణ ప్రభాకర గాంధీ ఇటీవల మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు (భార్య) ద్వారా తెలియజేయబడింది. వారు వారసత్వ ధృవీకరణ పత్రాన్ని సమర్పించనందున, సదరు సహదరకుడు మ